ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 24.06.2026 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ఉగ్రవాదం, సైబర్ నేరాలతో సహా విస్తరిస్తున్న ప్రపంచ భద్రతా సవాళ్లను ఎదుర్కొనేందుకు మరింత బలమైన సహకారం అందించాలని బ్రిక్స్ దేశాల జాతీయ భద్రతా సలహాదారులు పిలుపునిచ్చారు.
2. ఎల్ నినో ప్రభావం వల్ల ఏర్పడే పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రభుత్వం ముందస్తు ఏర్పాట్లు చేస్తోందని వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తెలిపారు.
3. పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ లోని పరిస్థితిపై ఆ దేశం చేసిన వ్యాఖ్యలను భారత్ తీవ్రంగా ఖండించింది.
4. అమెరికాలోని హ్యూస్టన్ సిటీలో నిన్న రాత్రి జరిగిన ఫిఫా ప్రపంచ కప్ 2026 గ్రూప్-కె మ్యాచ్‌లో పోర్చుగల్ జట్టు ఉజ్బెకిస్తాన్‌ను 5-0 గోల్స్ తేడాతో ఓడించింది.

------------------------------

**BRICS- NSA MEETING**

ఉగ్రవాదం, సైబర్ నేరాలతో సహా విస్తరిస్తున్న ప్రపంచ భద్రతా సవాళ్లను ఎదుర్కొనేందుకు మరింత బలమైన సహకారం అందించాలని బ్రిక్స్ దేశాల జాతీయ భద్రతా సలహాదారులు పిలుపునిచ్చారు. భారత్ అధ్యక్షతన న్యూఢిల్లీలో జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ నాయకత్వంలో 16వ బ్రిక్స్ జాతీయ భద్రతా సలహాదారుల సమావేశం జరిగింది. ఇంధన, ఆహార భద్రత మొదలుకొని వాతావరణ మార్పుల వల్ల ఏర్పడే అస్థిరత, అలాగే ఉగ్రవాద సంస్థలు సరికొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని దుర్వినియోగం చేయడం వంటి పలు అంశాలపై ప్రతినిధులు తమ అభిప్రాయాలను పంచుకున్నారు.

మే 21, 22 తేదీలలో జరిగిన 'ఉగ్రవాద నిరోధక బ్రిక్స్ ఉమ్మడి కార్యవర్గాల పనితీరు ఫలితాలు.. అలాగే ఈనెల 8, 9 తేదీలలో జరిగిన సమాచార సాంకేతిక పరిజ్ఞానాల వినియోగంలో భద్రత'పై జరిగిన సమావేశాల ఫలితాలను కూడా ఈ సదస్సులో సమీక్షించారని విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. ఉగ్రవాదం, సైబర్ నేరాలను ఉమ్మడిగా ఎదుర్కొనేందుకు.. ముఖ్యంగా సభ్య దేశాల సామర్థ్యాలను బలోపేతం చేయడం, సమాచార మార్పిడిని పెంపొందించడం, బ్రిక్స్ చట్ట అమలు సంస్థల మధ్య సమన్వయాన్ని పెంచడం ద్వారా బ్రిక్స్ సహకారాన్ని మరింత బలోపేతం చేయడానికి నేతలు మద్దతు పలికారు. ఉగ్రవాదులు వాడుతున్న కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని తిప్పికొట్టడంతో పాటు, ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా నిర్మూలించడానికి తాము కట్టుబడి ఉన్నామని వారు పునరుద్ఘాటించారు.

**NSD**

----------------------

**REV. SHIVRAJ- MONSOON PREPAREDNESS**

ఎల్ నినో ప్రభావం వల్ల రుతుపవనాలు బలహీనపడే అవకాశం ఉన్నందున, ఈ పరిస్థితిని ఎదుర్కొని, రైతులకు సహాయం చేయడానికి ప్రభుత్వం ముందస్తు ఏర్పాట్లు చేస్తోందని వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తెలిపారు. న్యూఢిల్లీలో మాట్లాడుతూ చౌహాన్.. దేశంలో ఇప్పటివరకు దాదాపు 43 శాతం తక్కువ వర్షపాతం నమోదైందని, జూలైలో కూడా రుతుపవనాలు బలహీనంగానే ఉండే అవకాశం ఉందని చెప్పారు. సాధారణం కంటే తక్కువ వర్షపాతం వల్ల దాదాపు 315 జిల్లాలు ప్రభావితం కావచ్చని పేర్కొన్నారు. సాగునీటి సౌకర్యం 25 శాతం కంటే తక్కువగా ఉన్న 111 అత్యంత ప్రాధాన్యత కలిగిన జిల్లాలు ఉన్నాయి. మరో 76 జిల్లాలు 25 నుండి 50 శాతం మధ్య సాగునీటి సౌకర్యం కలిగి ఉండి, మధ్యస్థ ప్రాధాన్యత విభాగంలోకి వస్తాయి. అలాగే, డ్యామ్‌లు, ఇతర వనరుల ద్వారా మెరుగైన సాగునీటి వసతులు ఉన్న 128 జిల్లాలు తక్కువ ప్రాధాన్యత కలిగినవిగా ఉన్నాయి. ఈ జిల్లాలలో మెజారిటీ జిల్లాలు 12 రాష్ట్రాలలో ఉన్నాయని మంత్రి చెప్పారు.

**BYTE- SHIVRAJ SINGH CHAOUHAN**

ప్రభావిత జిల్లాల కోసం ఇప్పటికే అత్యవసర ప్రణాళికలు  సిద్ధం చేసినట్లు మంత్రి తెలిపారు. ప్రత్యామ్నాయ పంటలు, స్వల్పకాలిక రకాలు, పంటల వైవిధ్యీకరణ, చెరువులు, జలాశయాలు, చెక్ డ్యామ్‌లు, వ్యవసాయ కుంటలు వంటి అందుబాటులో ఉన్న నీటి వనరులను, ఇతర నీటి సంరక్షణ నిర్మాణాలను ఉత్తమంగా ఉపయోగించుకోవడంపై ఈ ప్రణాళికల్లో ప్రధానంగా దృష్టి సారించినట్లు మంత్రి వివరించారు.

**NSD**

-----------------------

**MEA BRIEFING**

పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ లోని పరిస్థితిపై పాకిస్తాన్ చేసిన వ్యాఖ్యలను భారత్ తీవ్రంగా ఖండించింది. పాకిస్తాన్ తన వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి, అక్కడ జరుగుతున్న మానవ హక్కుల ఉల్లంఘనల నుండి ప్రజల దృష్టిని మళ్లించడానికి చేస్తున్న ప్రయత్నాలు ఇవని పేర్కొంది. విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ న్యూఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ... ఈ కల్పిత ఆరోపణలను భారత్ తిరస్కరిస్తోందని అన్నారు. పాక్ ఆక్రమణలో ఉన్న ప్రాంతాలలో దశాబ్దాలుగా పాకిస్తాన్ అవలంబిస్తున్న వ్యవస్థాగత ఆర్థిక దోపిడీ, ప్రాథమిక హక్కుల నిరాకరణ, పరిపాలనాపరమైన అణచివేత విధానాల ప్రత్యక్ష పరిణామమే ప్రస్తుతం PoK లో జరుగుతున్న నిరసనలని ఆయన చెప్పారు. నిరసనకారులపై పాకిస్తాన్ ప్రభుత్వం అత్యంత క్రూరంగా పోలీసు బలగాలను ప్రయోగించడం, అవసరమైన నిత్యావసర వస్తువులు, మందుల సరఫరాను నిలిపివేయడం, ఇంటర్నెట్ నిలిపివేత, నిరాయుధులైన పౌరులపై ఆకృత్యాలకు పాల్పడుతోందని ఆయన అన్నారు. పాకిస్తాన్ చేస్తున్న దుశ్చర్యలకు, హక్కుల ఉల్లంఘనలకు అంతర్జాతీయ సమాజం దానినే బాధ్యులను చేయాలని అన్నారు.

**S/B RANDHIR JAISWAL**

**NSD**

-----------------------

**PM - QATAR AMIR**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ - ఖతార్ దేశ అమీర్ - షేక్ తమీమ్ బిన్ హమద్ అల్-థానితో ఫోన్ లో మాట్లాడారు. ఆదివారం ఖతార్‌లోని రాస్ లఫాన్ ఇండస్ట్రియల్ సిటీలో జరిగిన ప్రమాదంలో భారతీయులు ప్రాణాలు కోల్పోవడం పట్ల ఖతార్ అమీర్ తీవ్ర సంతాపాన్ని ప్రకటించారు. అలాగే గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.గాయపడిన వారికి త్వరితగతిన వైద్య సహాయం అందించడం పట్ల మోదీ ధన్యవాదాలు తెలిపారు.

పశ్చిమాసియా పరిస్థితిపై ప్రస్తుతం సాగుతున్న శాంతి ప్రయత్నాలలో ఖతార్ పోషిస్తున్న నిర్మాణాత్మక పాత్రను మోదీ అభినందించారు. ఆ ప్రాంతంలో శాశ్వత శాంతి, స్థిరత్వానికి ఈ ప్రయత్నాలు దోహదపడతాయని మోదీ ఆశాభావం వ్యక్తం చేశారు. వివిధ రంగాలలో ద్వైపాక్షిక సహకారాన్ని మరింత బలోపేతం చేయడానికి ఇరువురు నేతలు తమ నిబద్ధతను పునరుద్ఘాటించారు.

**NSD**

-----------------------

**VANDE MATARAM CAMPS**

కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ 'మై భారత్' ద్వారా దేశవ్యాప్తంగా వందేమాతరం క్యాంపులను నిర్వహించనుంది. యువతలో దేశం పట్ల రాజ్యాంగ, ప్రజాస్వామ్య సంప్రదాయాలపై అవగాహనను పెంపొందించడంతో పాటు, సాంస్కృతిక విశ్వాసాన్ని, పౌర బాధ్యతలను పెంపొందించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. ఎంపిక చేసిన జిల్లాల్లో మొత్తం 20 క్యాంపులను ఏర్పాటు చేయనున్నారు. ప్రతి క్యాంపులో 15 నుండి 29 సంవత్సరాల వయస్సు గల 150 మంది యువకులు పాల్గొంటారు. ప్రతి క్యాంపులో ఆరు రాష్ట్రాల నుండి ప్రాతినిధ్యం ఉంటుంది.

**NSD**

-----------------------

**FIFA WORLD CUP**

అమెరికాలోని హ్యూస్టన్ సిటీలో నిన్న రాత్రి జరిగిన ఫిఫా ప్రపంచ కప్ 2026 గ్రూప్-కె మ్యాచ్‌లో పోర్చుగల్ జట్టు ఉజ్బెకిస్తాన్‌ను 5-0 గోల్స్ తేడాతో చిత్తు చేసింది. క్రిస్టియానో

రొనాల్డో రెండు గోల్స్ చేసి, పోర్చుగల్ 5-0తో ఘన విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించాడు. ఈ గోల్స్ తో రొనాల్డో ఆరు వేర్వేరు ప్రపంచ కప్ టోర్నమెంట్‌లలో గోల్స్ చేసిన మొదటి ఆటగాడిగా రికార్డు సృష్టించాడు. ఈ మ్యాచ్‌లో రొనాల్డోకు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు లభించింది.

ఫాక్స్ బరోలోని బోస్టన్ స్టేడియంలో జరిగిన గ్రూప్-ఎల్ మ్యాచ్‌లో ఇంగ్లాండ్, ఘనా జట్ల మధ్య జరిగిన పోటీ 0-0తో డ్రాగా ముగిసింది. ఈ డ్రా తర్వాత, రెండు జట్లు ఆడిన రెండు మ్యాచ్‌ల నుండి చెరో 4 పాయింట్లతో గ్రూప్-L పట్టికలో అగ్రస్థానంలో కొనసాగుతున్నాయి.

**NSD**

-----------------------

**IMD WEATHER**

ఢిల్లీ, హర్యానా, చండీగఢ్, పశ్చిమ ఉత్తరప్రదేశ్ ప్రాంతాలకు రేపటి వరకు బలమైన ఈదురుగాలులు, ఉరుములతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉండడంతో భారత వాతావరణ శాఖ 'ఆరెంజ్ అలర్ట్' జారీ చేసింది. రాబోయే రెండు మూడు రోజుల్లో అస్సాం, మేఘాలయ, కర్ణాటక, మధ్య మహారాష్ట్ర, ఒడిశా, తెలంగాణ, పశ్చిమ బెంగాల్, సిక్కిం రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఆ శాఖ తెలిపింది.

**NSD**

-----------------------

**SJ::SWATI MP-I**

**24.06.2026**

**BRICS- NSA MEETING**

National Security Advisers (NSAs) and senior security officials from BRICS nations called for stronger cooperation to address a widening range of global security challenges, including terrorism, cyber threats, during a high-level meeting hosted by India in the national capital. The 16th BRICS National Security Advisers' Meeting, held under India's chairship of the grouping, led by India's NSA Ajit Doval, brought together top security representatives from member countries to discuss both traditional and emerging threats confronting the international community. According to

India's Ministry of External Affairs (MEA), the discussions focused on evolving security risks that increasingly transcend national borders. Delegates exchanged views on issues ranging from energy and food security to climate-related instability and the misuse of emerging technologies by terrorist organisations. External Affairs Ministry said in a statement that the NSAs also reviewed the activities and outcomes of the BRICS Joint Working Groups on Counter-Terrorism held on 21nd and 22nd of May, and on Security in the use of Information and Communication Technologies held on 8th and 9th June. The leaders extended support to enhancing further BRICS cooperation, particularly on strengthening capacities of members, enhancing information sharing, and coordinating amongst BRICS law-enforcement agencies to counter terrorism and cyber risks in a collective manner. They reaffirmed their commitment to combating terrorism in all its forms and manifestations, including through countering the use of new technologies being utilized by them.

The NSAs expressed their full support to India’s BRICS Chairship in 2026 under the theme: Building for Resilience, Innovation, Cooperation and Sustainability. After the conclusion of the meeting, they had a joint call-on Prime Minister Narendra Modi.

**<>CB/SUPARNA/0453 HRS**

**SJ::SWATI MP-I 24.06.2024**

**MEA BRIEFING**

India has strongly criticized Pakistani Defence Minister Khawaja Asif's remarks over the situation in Pakistan occupied Kashmir saying, these remarks are desperate attempts by the neighbouring country to cover-up its own failings and deflect attention away from its human rights abuses. Addressing media in New Delhi, Ministry spokesperson Randhir Jaiswal said New Delhi categorically rejects these fabricated claims with the contempt they deserve. He stressed that the ongoing protests in PoK are a direct consequence of Pakistan’s decades-long policy of systemic economic exploitation, denial of fundamental rights, and administrative oppression in areas under its illegal and forcible occupation. He pointed out that the Pakistani state has responded with extreme police brutality, blocking of essential supplies and medicines, internet blackouts, and use of lethal force against unarmed civilians. He expressed hope that the international community will hold Pakistan accountable for its misdeeds and abuses.

**(S/B RANDHIR JAISWAL)**

On the ongoing conflict in Gulf region, Mr Jaiswal informed that ten Indian

flagged vessels are still in the Persian Gulf region. Randhir Jaiswal said that since the signing of MoU between the US and Iran on the 17th of June, eleven India bound vessels have transited through the Strait of Hormuz. The vessels include 3 Indian-flagged Crude Oil Tankers, each carrying over 2 lakh 85 thousand MT crude oil, one foreign flagged LPG carrier, one foreign flagged Crude Oil Tanker and six foreign-flagged Bulk Carriers, carrying fertilizer cargo. He hoped that the remaining India flagged vessels would also be able to cross the Strait of Hormuz soon.

**<>CB/SUPARNA/AKSHIT/0446 HRS**

**SJ::SWATI MP-I 24.06.2026**

**REV. SHIVRAJ- MONSOON PREPAREDNESS**

Agriculture and Farmers Welfare Minister, Shivraj Singh Chouhan has said that the government is making advance preparations for the Kharif season to help farmers deal with the possible impact of a weak monsoon caused by El Niño. Addressing a press conference in New Delhi, Mr Chouhan said that the country had so far seen around 43 percent less rainfall and that the monsoon was expected to remain weak in July too. He noted that around 315 districts could be affected by below-normal rainfall, including 111 high-priority districts with very limited irrigation, where irrigation coverage is below 25 per cent. Another 76 districts fall under the medium-priority category with irrigation coverage between 25 and 50 per cent, while 128 districts have been classified as low priority owing to relatively better irrigation facilities through dams and other sources. A majority of these districts are located across 12 states-Madhya Pradesh, Maharashtra, Gujarat, Uttar Pradesh, Rajasthan, Karnataka, Bihar, Jharkhand, Telangana, Andhra Pradesh and Odisha.

**BYTE- SHIVRAJ SINGH CHAOUHAN**

The Minister further said that contingency plans had already been prepared for the affected districts, with a focus on alternative crops, short-duration varieties, crop diversification, and better use of available water resources such as ponds, reservoirs, check dams, farm ponds, and other water conservation structures.

**<><>CB/ARZOO/BISHAL/0456HRS**

**SJ MP-II 24.06.2026**

**FIFA WORLD CUP**

In the FIFA World Cup 2026, Portugal crushed Uzbekistan by five goals to nil in the Group K, at Houston in United States. The 41-year-old Cristiano Ronaldo scored two goals to help Portugal roll to a 5-0 win over Uzbekistan. Ronaldo became the first player to score in six different World Cup tournaments with his goals, adding another impressive accomplishment to his storied career. He was named man of the match.

The Group L match between England and Ghana at Boston Stadium in Foxborough has concluded in a 0-0 goalless draw. Following the draw, both teams move to 4 points from two matches, remaining tied at the top of Group L.

In another Group L fixture, the match between Croatia and Panama at Toronto Stadium in Canada is currently underway. Croatia need a strong response after their opening defeat, while Panama are searching for their first win of the campaign. Later, Colombia will lock horns with DR Congo in Guadalajara from 7:30 am in Group K fixture.

**<<>>KAUMUDEE/NET/CB/0513 HRS**

**SJ::SWATI MP-I 24.06.2026**

**PM - QATAR AMIR**

Prime Minister Narendra Modi received a telephone call from the Amir of the State of Qatar, Sheikh Tamim Bin Hamad Al-Thani. The Qatar Amir expressed condolences over the loss of lives of Indian nationals in the accident at Ras Laffan Industrial City in Qatar on Sunday and conveyed his wishes for the speedy recovery of those injured.

Prime Minister Modi thanked the Qatari leader for his words of sympathy for the affected families and appreciated the prompt medical assistance extended to the injured. The two leaders also reaffirmed their commitment to ensuring the wellbeing and safety of their citizens and reiterated their solidarity and support for each other.

During discussions on the situation in West Asia, Prime Minister Modi appreciated Qatar’s constructive role in ongoing peace efforts. Mr Modi expressed hope that these initiatives will contribute to lasting peace and stability in the region. The two leaders also reaffirmed their commitment to further strengthening bilateral cooperation across diverse sectors and

agreed to remain in close touch.

**<><><>CB/VISHNU/MAIL/0502 HRS**

**VANDE MATARAM CAMPS**

The Ministry of Youth Affairs and Sports, through MY Bharat initiative, will organise Vande Mataram Camps across the country. The initiative seeks to provide young people with opportunities to deepen their understanding of India's constitutional and democratic traditions while promoting cultural confidence and civic responsibility. The initiative will comprise 20 camps across identified districts, with each camp hosting 150 youth participants aged 15 to 29 years. Participants from six States will take part in each camp, with mandatory representation from the Northeast. The Ministry also noted that at least 50 per cent of the participants will be women and members of socially disadvantaged sections. The first camp will be held in Kolkata, West Bengal, from tomorrow till the end of this month, coinciding with the birth anniversary of Bankim Chandra Chatterjee. The Ministry of Youth Affairs and Sports said that the camps will cover around three thousand youth and will focus on themes such as constitutional values, cultural exchange, leadership development and awareness about flagship government schemes.

**IMD WEATHER**

The India Meteorological Department, IMD has issued an orange alert for thundersquall activity, with wind speeds likely to reach 60-70 kilometers per hour over Delhi, Haryana, Chandigarh, and West Uttar Pradesh till tomorrow. Delhi-NCR today witnessed a sudden spell of intense weather, as heavy rainfall, dust storms, and strong winds swept across the region. According to IMD, the national capital recorded a minimum temperature of 26.8 degrees Celsius, while the maximum temperature is expected to settle around 38.4 degrees Celsius. The weather agency has forecast heavy rainfall conditions over Assam, Meghalaya, Interior Karnataka, Madhya Maharashtra, Odisha, Telangana, Sub-Himalayan West Bengal, and Sikkim for the next two to three days. The Met department further forecast thunderstorms accompanied by lightning and gusty winds over Andaman and Nicobar Islands, Andhra Pradesh, Bihar, Jammu and

Kashmir, Ladakh, Jharkhand, Kerala, Mahe, Lakshadweep, Madhya Pradesh, Konkan, Goa Maharashtra, Punjab, and Uttarakhand till tomorrow. Similar weather conditions are expected to prevail over parts of the North Eastern region till 29th of this month.